క్లుప్తంగా

విమాన ప్రయాణికురాలికి డాక్టర్ ప్రతిమారాజ్ చికిత్స

నిజామాబాద్‌నాగారం: విమానంలో అస్వస్థతకు గురైన మహిళకు నిజామాబాద్ జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ అత్యవసర చికిత్స అందించారు. రెండ్రోజుల క్రితం విజయవాడ నుంచి హైదరాబాద్ వస్తున్న విమానంలో హైదరాబాద్‌కు చెందిన అనురాధకు హార్ట్ ఎటాక్ వచ్చింది. అదే విమానంలో ఉన్న ప్రతిమారాజ్ విమాన సిబ్బంది అందించిన మెడికల్ కిట్‌తో చికిత్స చేశారు. డాక్టర్ ప్రతిమారాజ్‌ను విమాన సిబ్బంది, ప్రయాణికులు అభినందించారు.

హైమాస్ట్ లైట్ ఏర్పాటు



సిరికొండ: మండలంలోని తూంపల్లి ఎదురుకొండ కొత్త తిరుపతి వేంకటేశ్వరాలయం వద్ద నూతనంగా హైమాస్ట్ లైట్‌ను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ నెల 7 నుంచి ఉత్సవాలు ప్రారంభమవుతున్నందున ఎమ్మెల్యే భూపతిరెడ్డి లైట్‌ను ఏర్పాటు చేయించారని గ్రామానికి చెందిన రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ తెలిపారు. గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



సిరికొండ: మండలంలోని కొండూర్ జీపీ పరిధిలోని పీసరగుట్ట తండాకు చెందిన బాధితుడికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును డీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్కోల్ భాస్కర్‌రెడ్డి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, తిరుపతి నాయక్, మహిపాల్, నౌసీలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం




ఇందల్వాయి: మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. బోనాలతో అమ్మవారికి నైవేద్యాలను సమర్పించారు. తన నిధుల నుంచి ముదిరాజ్ కల్యాణ మండపానికి రూ.10 లక్షలు ఇస్తానని హామీ సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ కొరటపల్లి ఆనంద్, పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, నాయకులు దశరథ్, లక్ష్మి, ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



మోపాల్: మండలంలోని తాడెం గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి పండుగను ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలు సంతోషంగా ఉండాలని, వర్షాలు కురిసి, పాడి పంటలు బాగా పండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెర్క ప్రభాకర్, సాయిబాబా, వేల్పూర్ భూమయ్య, నాగార్జున, లింగం తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపానికి శంకుస్థాపన



ఇందల్వాయి: మండల కేంద్రంలో మున్నూరు కాపు కల్యాణ మండపానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఆకుల లలిత ఆదివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గుట్ట గంగాధర్, సాధు రవి, గంగాధర్, శ్రీనివాస్, గోపాల్, రాజన్న, గంగారాం, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌పై కాంగ్రెస్‌వి మతిలేని మాటలు

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- ప్రజల సంక్షేమమే బీజేపీ ధ్యేయం



క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

సుభాష్‌నగర్: కేంద్ర బడ్జెట్‌పై కాంగ్రెస్ నాయకులు మతి లేకుండా మాట్లాడుతున్నారని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ఆరోపించారు. ఆదివారం నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2047 నాటికి వికసిత్ భారత్ కల సాకారానికి ముందడుగే ఈ బడ్జెట్ అన్నారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన, పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, అన్ని రాష్ట్రాల మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా బడ్జెట్‌ను రూపొందించిందన్నారు. బడ్జెట్‌లో మధ్యతరగతి ఉద్యోగులకు వ్యక్తిగత పన్ను చెల్లింపులో రూ.12.75 లక్షల వరకు మినహాయింపు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. సూక్ష్మ, చిన్న తరహా, పరిశ్రమల ద్వారా మహిళా సాధికారతకు ఎంఎస్ఎంఈ ద్వారా 7.5 కోట్లమందికిపైగా ఉపాధి పొందుతున్నారన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా తక్కువ వడ్డీకే ఇచ్చే రుణ సదుపాయాన్ని రూ.3 లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచిందని, 50వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయడంతోపాటు విద్యా రుణాలు పొందిన వారికి రూ.10లక్షల వరకు టీసీఎస్‌ను తొలగించిందన్నారు. కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి కమీషన్లకు ఎగబడి దోచుకుంటున్నారని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్ సామాన్య ప్రజల గుండెలో నిలిచిపోయేలా ఉందని, దీన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు విషం చిమ్ముతున్నారని విమర్శించారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు నాగరాజు, నాయకులు మల్లేశ్ గుప్తా, నాయకులు ఆనంద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా ఆస్పత్రి నిర్మాణం



ధర్పల్లిలో కొనసాగుతున్న ఆస్పత్రి నిర్మాణ పనులు

- ధర్పల్లిలో కొనసాగుతున్న వంద పడకల ఆస్పత్రి పనులు
- మరో ఏడాదిలో అందుబాటులోకి వచ్చే అవకాశం
- నాలుగు మండలాల ప్రజలకు అందనున్న వైద్య సేవలు

ధర్పల్లి: గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణాలకు నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా రూరల్ నియోజకవర్గంలోని ధర్పల్లి మండల కేంద్రంలో ముప్పై పడకల ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ నాటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పది నెలల క్రితం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నాటి నుంచి నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఏడాదిలోగా నిర్మాణ పనులు పూర్తి చేసి ఆస్పత్రిలో సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

రూ.33.15 కోట్లతో నిర్మాణం

మండల కేంద్రంలో ఉన్న ముప్పై పడకల సీహెచ్‌సీని వంద పడకల ఆస్పత్రిగా మార్చడానికి గత ప్రభుత్వం రూ.33.15 కోట్లు మంజూరు చేసింది. తహసీల్ కార్యాలయం వెనుక ఉన్న స్థలంలో నిర్మాణానికి అధికారులు ప్రతిపాదించగా నాటి వైద్యశాఖ మంత్రి హరీశ్ రావు, నాటి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ భూమి పూజ చేశారు. కానీ పాత ఆస్పత్రి భవన స్థలం ఐదు ఎకరాల వరకు ఉండడంతో అక్కడే నిర్మించాలని ప్రస్తుత ఎమ్మెల్యే భూపతిరెడ్డి అధికారులను ఆదేశించారు. గత పది నెలల క్రితం ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాత ఆస్పత్రి వద్దే వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రస్తుతం నిర్మాణ పనులు కొనసాగుతున్నందున తహసీల్ కార్యాలయ సమీపంలోని బీసీ బాలుర వసతి గృహంలో వైద్య సేవలు అందిస్తున్నారు.

పేదలకు మెరుగైన సేవలు

ధర్పల్లి సీహెచ్‌సీ వంద పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చెందడంతో ధర్పల్లి, సిరికొండ, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి గ్రామాల ప్రజలకు సుమారు ముప్పై రకాల మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో అన్ని రకాల వైద్యులు ఆస్పత్రిలో ఉండడంతో నిరుపేదలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లకుండా ఆర్థిక భారాన్ని తగ్గించుకోవచ్చు.

వైభవంగా శ్రీవారి కల్యాణం



హరిహర క్షేత్రంలో స్వామి వారికి పూజలు చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్‌లో ప్రసిద్ధి చెందిన శ్రీహరిహర క్షేత్రంలో ద్వాదశ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వేదపండితులు పరాంకుశం వేంకట సీతారామాచార్యుల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం శ్రీవారి కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అంతకు ముందు ఉదయం సుప్రభాతం, శ్రీ సుదర్శన, రుద్ర, చండీ హోమాలు చేపట్టారు. రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి హరిహర క్షేత్రా న్ని సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చా రు. వేడుకలకు గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్యే వి గంగాధర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఆలయ కమిటీ నిర్వాహకులు, ఆల య పూజారులు రాహుల్ శర్మ, రాజశేఖర శర్మ, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, కోట్ల భాస్కర్, ఈగ వెంకట్‌రెడ్డి, మేక బాగారెడ్డి, వాసు, ధర్మాగౌడ్, సుభాష్ రెడ్డి, శ్యాంసుందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

తొర్లికొండ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



జక్రాన్‌పల్లి: తొర్లికొండలో ఉన్న శ్రీ స్వయంభూ శిలాతీర్థ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ఆదివారం సందర్శించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాజేశ్‌రెడ్డి గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవాలని మొక్కుకున్నారు. అందులో భాగంగానే ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కాటిపల్లి సాయారెడ్డి, సొసైటీ చైర్మన్ నర్సారెడ్డి, వీడీసీ అధ్యక్షుడు నాగేంద్ర, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఉత్కం శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు గంగారాం, గంగారెడ్డి, రాజేశ్‌గౌడ్, రాజేశ్వర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆలయ కమిటీ సభ్యులు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సిరికొండ: జిల్లాలోని ప్రసిద్ధ శైవ క్షేత్రమైన లొంక రామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. లొంకకు వెళ్లే దారిలో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. మూడు కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు వారు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గ్యామ శోభన్, ఆలయ కమిటీ సభ్యులు బడాల సంతోష్, మారుతి, తాళ్ల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, దిగంబర్, ప్రకాశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశాం



ఆలయంలో హారతి తీసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే



రథోత్సవంలో పాల్గొన్న మహిళలు

జక్రాన్‌పల్లి: పడకల్‌లో నిర్మించిన శ్రీ భూనీలా సమేత వేంకటేశ్వర ఆలయానికి నిధులు కేటాయించి ఎంతో అభివృద్ధి చేశామని రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఆదివారం జక్రాన్‌పల్లి మండలంలోని పడకల్‌లో నిర్వహించిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, మాజీ జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులనుద్దేశించి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. ఆలయానికి ఎండోమెంట్ ద్వారా నిధులు కేటాయించి ఆలయాన్ని పూర్తి చేశామన్నారు. గ్రామంలో బైపాస్ రోడ్డు కోసం రూ. 85లక్షల నిధులు కేటాయించామని తెలిపారు. స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు పుప్పాల శ్రీనివాస్, పిల్లి విజయ్, అర్వింద్, సుచిత్, ధను, నాయకులు అప్క సత్యం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

ఆలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. రథోత్సవానికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అంతకు ముందు ఆలయంలో నిర్వహించిన కుంకుమార్చనలో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

పీఆర్టీయూ–టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతు



నిజామాబాద్‌అర్బన్: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పీఆర్టీయూ–టీఎస్ నుంచి పోటీ చేస్తున్న వంగ మహేందర్‌రెడ్డికి తమ మద్దతు ఉంటుందని బహుజన్ టీచర్స్ ఫెడరేషన్ (బీటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కల్పదర్శి చైతన్య పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని బీటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో పి మోహన్ రెడ్డి, కిషన్, సాయిలు, స్వామినాయక్, సంతోష్ నాయక్, పట్నం చెన్నయ్య, సయ్యద్ యూసూద్, శంకర్, భీమ్‌రావు, సురేందర్, చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహం ఆవిష్కరణ



మోర్తాడ్: భీమ్‌గల్ మండలం పిప్రిలో ఆదివారం శివాజీ విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి ఆవిష్కరించారు. శివాజీ బాటలో అందరూ పయనించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.

ముదిరాజ్‌లు రాణించాలి

రుద్రూర్: ముదిరాజ్‌లు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో రాణించాలని జిల్లా ముది రాజ్ మహాసభ అధ్యక్షుడు కరాట రమేశ్ అన్నా రు. పొతంగల్ మండల కేంద్రంలో ఆదివారం నూతన ముదిరాజ్ మండల కమిటీ ఎన్నిక కోసం గ్రామాల వారిగా అడ్‌హాక్ కమిటీలను ఏర్పాటు చేశారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎస్ఈ, డీఈలు, ఏడీఈలు

ఎన్పీడీసీఎల్ ఎస్ఈ రాపల్లి రవీందర్

సుభాష్‌నగర్: వేసవిలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించడమే లక్ష్యంగా ఎన్పీడీసీఎల్ ఉద్యోగులు, సిబ్బంది పని చేస్తున్నారని నిజామాబాద్ ఎస్ఈ రాపల్లి రవీందర్ అన్నారు. ఆదివారం నగరంలోని పవర్‌హౌస్ సబ్ స్టేషన్‌లో ఉన్న 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లలో ఒక ట్రాన్స్‌ఫార్మర్‌ను 12.5 ఎంవీఏగా మార్చగా, ఎస్ఈ రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ ప్రజలకు ఒక సబ్‌స్టేషన్‌లో అంతరాయం ఏర్పడితే మరో సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా అందించడానికి 12.5 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను సీఎండీ కె వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు అమర్చామని తెలిపారు. రూ.1.50 కోట్లతో పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశామన్నారు. గాజుల్‌పేట్, బర్కత్‌పుర, సాయినగర్, సీతారాం నగర్, ఆనంద్‌నగర్, శివాజీనగర్, న్యాల్‌కల్ రోడ్, నాగారం, 80 క్వార్టర్స్, ధర్మపురి హిల్స్, మాలపల్లి, బోధన్ రోడ్, ఖిల్లా రోడ్, దారుగల్లి, శంభుని గుడి, హెడ్ పోస్టాఫీస్, ముజాత్‌నగర్, గాయత్రినగర్, రేణుకనగర్, సూర్యనగర్, ఇంద్రాపూర్, డ్రైవర్స్ కాలనీ, పూజారి కాలనీ, 300 క్వార్టర్స్, నీరుగొండ హనుమాన్ ఆలయం, ఆర్‌జీజీవై క్వార్టర్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈ ఆపరేషన్ శ్రీనివాస్‌రావు, డీఈఎం ఆర్‌టీ వెంకటరమణ, ఏడీఈలు ఆర్ చంద్రశేఖర్, వీరేశం, నటరాజ్, తోట రాజశేఖర్, ఏఈలు నగేశ్, భాస్కర్ ప్రసాద్, సాయిలు, ఉద్యోగులు, సిబ్బంది సాయిలు పాల్గొన్నారు.

విద్యారంగానికి నిధులు కేటాయించాలి

ఆర్మూర్‌టౌన్: బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు ప్రిన్స్ డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. విద్య రంగానికి కేటాయించిన బడ్జెట్‌పై తెలంగాణ ఎంపీలు స్పందించాలన్నారు. కార్యక్రమంలో హుస్సేన్, కళ్యాణ్, పవన్, మనోజ్, ప్రవీణ్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి సన్మానం

బాల్కొండ: ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బాక్సింగ్ క్రీడాకారుడు బొంత నిఖిల్‌ను గ్రామస్తులు ఆదివారం సన్మానించారు. తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ ఆదిలాబాద్‌లో గత రెండేళ్లుగా శిక్షణ తీసుకుంటున్న అఖిల్ ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీల్లో మూడో స్థానం సాధించాడని గ్రామస్తులు తెలిపారు. నిఖిల్ జాతీయ స్థాయిలో రాణించడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో పీడీలు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, ఉపాధ్యాయులు రాజేశ్వర్, తిరుపతి, సీనియర్ అసిస్టెంట్ సాగర్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	84,000	వెండి(కిలో)	96,500
22 క్యారెట్స్	76,780	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	40	60
బెండకాయ	50	90	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	50	90	దోసకాయ	30	50
దొండకాయ	35	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	10	20	కరివేపాకు	60	100
మెంతికూర	15	30	చామగడ్డ	40	80
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	80
పుదీనా	40	80	చిక్కుడుకాయ	30	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.40, 4.40, 7.25, 10.00
స్క్రీన్-3	ఏజెంట్ గై 001(తెలుగు)-11.00 4.40 మదగజరాజ(తెలుగు)-1.30 ,7.30 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	మదగజరాజ(తెలుగు)-10.10 10.45 డాకు మహారాజు (తెలుగు)-1.20 7.40 - దేవా(హిందీ)-4.25
స్క్రీన్-3	దేవా(హిందీ)-10.45 7.15 10.30 మహిష(తెలుగు)-2.00 రొమాంటిక్ లైఫ్(తెలుగు)-4.30
స్క్రీన్-4	ఏజెంట్ గై001(తెలుగు)-11.15 స్కై ఫోర్స్(హిందీ)-1.30 10.25 మదగజరాజ(తెలుగు)-4.15 ప్రేమిస్తావా(తెలుగు)-7.25
లలితామహల్	మదగజరాజ (తెలుగు)
దేవి	డాకు మహారాజు(తెలుగు)
నటరాజ్	రాచరికం(తెలుగు)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు



సిరికొండలో..

నిజామాబాద్‌అర్బన్/ సిరికొండ: హైదరాబాద్‌లో ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే లక్ష డప్పులు–వేల గొంతుల సభ పోస్టర్లను ఆదివారం నగరంలో ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేశ్ మాట్లాడుతూ..ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టే ఈ మహాప్రదర్శనను సభ్యులు విజయవంతం చేయాలని కోరారు. సుప్రీంకోర్టు మేరకు వర్గీకరణను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మారుతి, కనక ప్రమోద్, మహేశ్‌కుమార్, సిద్ధిరాములు, గంగాధర్, సాయిలు, సీతయ్య, రాములు, సహదేవ్, సాయి, భూషణ్, శ్రీనివాస్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు. సిరికొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లక్షల డప్పులు వేల గొంతుల బహిరంగ సభ వాల్ పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిప్పెర సంజీవ్, మొట్టల దీపక్, సంపత్, గణేశ్, శంకర్, రాజేందర్, ప్రవీణ్, కృష్ణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమాజం గర్వించే పౌరులుగా తీర్చిదిద్దాలి

పెర్కిట్: చెడు వ్యసనాలకు గురవుతున్న యువతను సమాజం గర్వించే పౌరులుగా తీర్చిదిద్దడానికి మేధావులు, విద్యావంతులు, రైతులు కలిసి రావాలని ఈరవత్రి రాందాస్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ పిలుపునిచ్చారు. ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్, ఫత్తేపూర్ గ్రామాల్లో ఆదివారం ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'హోటల్ కాడికి పోదాం జన సమూహంతో కలుద్దాం' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ గ్రామస్తులతో కలిసి పలు అంశాలపై చర్చించారు. యువతను సన్మార్గంలో నడిపించడానికి గురువులు, సమాజ సేవకులు, విద్యావంతులు నడుం బిగించాలన్నారు. అనంతరం రాజశేఖర్‌ను రెండు గ్రామాల నాయకులు, గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ నర్సయ్య, అర్గుల్ సురేశ్, రజనీశ్, గంగామోహన్, బదాం రాజ్‌కుమార్, సైఫుద్దీన్, ఇస్తాకుద్దీన్, కొండి రాంచందర్, కె రాంప్రసాద్, నూకల శేఖర్, దోమల శ్రీనివాస్, నటరాజ్, రమేశ్ గౌడ్, గంగామోహన్ చక్రు, గోపి కృష్ణ, సాయా రెడ్డి, మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మేకల శ్రీనివాస్, మేకల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ & రూరల్ జి. రాంనాథ్ : 9849180084
బాల్కొండ ప్రవీణ్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899